Andhra Jyothy                                                  Dt 07/06/18.

# నగరంలో మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్సులు



వివిధ శాఖల ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీఎస్ ఎస్కే జోషి

ని, వాణిజ్య అంశాలను దృష్టిలో ఉంచుకొని, ప్యాకేజీల వారీగా ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. అనంతరం మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ నగరాన్ని విశ్వనగరంగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌లు దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు. అందులో భాగంగానే నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి యోచిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో వినియోగిస్తున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. 100 నుంచి 500 గజాల లోపు స్థలాల్లో చైన్ పార్కింగ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. న్యూయార్క్ లాంటి నగరంలో పార్కింగ్ ద్వారా ఎంతో ఆదాయాన్ని పొందుతున్నారన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్ కుమార్ మాట్లాడుతూ నగర ట్రాఫిక్‌పై పోలీస్ శాఖ ఇప్పటికే అధ్యయనం చేసిందని, స్థలాన్ని బట్టి ప్రత్యేక డిజైన్లను రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.